# మహా ప్రవక్త ముహమ్మద్ సల్లం తీవ్రవాదాన్ని ఎన్నడు సమర్థించలేదు

---

బైతుల్ ఫుతూహ్ మస్జిద్ ఇంగ్లాండ్‌లో జరిగిన 13వ జాతీయ శాంతి సమావేశములో అహ్మదియ్యా ముస్లిం జమాఅత్ అంతర్జాతీయ అధినేత చేసిన కీలకోపన్యాసము

---



హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ అహ్మదియ్య ముస్లిం జమాఅత్ అంతర్జాతీయ అధినేత ఇట్లనిరి.

**బిస్మిల్లాహిర్రహ్మానిర్రహీమ్**

*(అనగా అపార దయామయుడు పరమకారుణ్య మూర్తి అల్లాహ్ పేర.)*

**అస్సలాము అలైకుమ్ వరహ్మాతుల్లాహి వబరకాతుహు:**

*అనగా అల్లాహ్ తఆలా తామందరిని సుఖ శాంతులతో కరుణించుగాక!*

ఈ అవకాశాన్ని పురస్కరించుకొని నేటి సాయంత్రం మా ఆహ్వానాన్ని స్వీకరించి మాతో పాటు పాల్గనుటకు వచ్చిన మా అథితులకు మొట్ట మొదటగా నేను హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుచున్నాను. భయానక, క్రూరమైన తీవ్రవాద సంస్థల చర్యల వలన ఇస్లాం పట్ల భయాందోళన కలుగుచున్నను మీరిక్కడికి విచ్చేసి ఈ కార్యక్రమములో పాల్గొనుట ఎంతో అభినందించదగ్గ విషయమే.

ఉదాహరణకు గత నవంబర్‌లో ప్యారిస్‌లో జరిగిన తీవ్రవాద దాడులను భయాందోళనతో ప్రపంచమంతా తిలకించెను. ఇంతే గాక ఆత్మాహుతి దాడులు సంభవించినవి. వివిధ దేశములలో ఇంకా వరుసగా తీవ్రవాద దాడులు జరుగుచున్నవి. ఇంగ్లాండ్ దేశ విషయానికి వచ్చినచో ఇంగ్లాండ్‌లో ప్రముఖ రద్దీ ప్రాంతాలలో భారీ, భయంకరమైన దాడులు చేయుటకు దాయిష్ ప్రణాళికలు రచించుచున్నదని అసిస్టెంట్ కమీషనర్ ఆఫ్ పోలీస్ ఇటీవలె హెచ్చరించారు.

అంతేకాకుండా గత సంవత్సరం యూరప్‌లో ఆకస్మికంగా శరణార్థుల ప్రవాహం ఏర్పడినది. ఇది చాలా మంది ప్రజల మనస్సుల లో భయాందోళన, అనిశ్చితి కలిగించుచున్నది. ఈ సంఘటనల వెలుగులో ముస్లిముల ఆధ్వర్యములో నిర్వహించబడిన ఈ కార్యక్రమంలో పాల్గొనడానికి సిద్ధమై హాజరు కావడంతో మీరు ధైర్యం, సాహసం కలిగి, కపటం లేని మనస్సు గలవారని ఋజువగుచున్నది.

అంతేకాకుండా గత సంవత్సరం యూరప్‌లో ఆకస్మికంగా శరణార్థుల ప్రవాహం ఏర్పడినది. ఇది చాలా మంది ప్రజల మనస్సులలో భయాందోళన, అనిశ్చితి కలిగించుచున్నది.

ఏది ఏమైనప్పటికి నిజమైన ఇస్లాంతో భయపడవలసిన అవసరం లేదనేది ఒక నగ్న సత్యం. కాని ఇస్లాం ఒక తీవ్రవాద మతమని, ఆత్మాహుతి దాడులను లేదా ఇతర రకాల ఉగ్రవాదాన్ని ప్రోత్సహించు మతమని కొంత మంది

ఒక ప్రఖ్యాత ఆంగ్ల పత్రికాకారుడు ఒక జాతీయ వార్తా పత్రికలో ఇస్లామోఫోబియా పెరుగుదల గురించి వ్రాసిరి. విస్తృత స్థాయిలో పరిశోధన చేసి మొట్ట మొదటి ఆత్మాహుతి దాడి 1980 సంగలో జరిగిందని, కాని ఇస్లాం గత 13 వందల సంగల క్రితమే ఉనికిలోకి వచ్చిందనేది వాస్తవమని వారందులో వ్రాసిరి.

వాదించుచున్నారు. ఇంత కన్నా పచ్చి అబద్ధం మరొకటి లేదు. ఒక ప్రఖ్యాత ఆంగ్ల పత్రికాకారుడు ఒక జాతీయ వార్తా పత్రికలో ఇస్లామో ఫోబియా పెరుగుదల గురించి వ్రాసిరి. విస్తృత స్థాయిలో పరిశోధన చేసి మొట్ట మొదటి ఆత్మాహుతి దాడి 1980సంగలో జరిగిందని, కాని ఇస్లాం గత 13 వందల సంగల క్రితమే ఉనికి లోకి వచ్చిందనేది వాస్తవమని వారందులో వ్రాసిరి.

ఒక వేళ ఇస్లాం ఇటువంటి దాడులను అనుమతించి యున్నచో లేదా ప్రోత్సహించి యున్నచో అవి ఇస్లాం ఆది నుండి లేదా దాని చరిత్ర మొత్తములో తప్పక సంభవించియుండాలని వారు పేర్కొనిరి. వారి అభిప్రాయము సరియైనది, ఒప్పుకోదగినదే. ఇటువంటి దాడులు ఆధునిక దురాగతములే కాక ఇస్లాం నిజమైన, శాంతియుత బోధనలకు కూడ విరుద్ధమని ఇవి నిరూపించెను. ఇస్లాం నిస్సందేహంగా అన్ని రకాల ఆత్మహత్యలను నిషేధించెను. కనుక ఎటువంటి ఆత్మాహుతి దాడులను లేదా తీవ్రవాదాన్ని ఏ కోణంలో కూడ ఇస్లాం సమర్థించలేదు.

ఇటువంటి దుశ్చర్యల వలన అమాయక మహిళలు, పసి పిల్లలు, ఇతర ప్రజలు అతి కిరాతకంగా హత్య చేయబడుచున్నారు. హూస్టన్, టెక్సాస్‌లోని రైస్ ఆఫ్ యూనివర్సిటీకి చెందిన డాII కన్నిడెన్ ఇటీవలె ఒక పరిశోధన వ్యాసములో ఇస్లామీయ రాజ్యములో క్రైస్తవులపై జరిగిన హింసను ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) కథనములు సమర్థించలేదు. మతపరంగా బహుళత్వ, పౌర హక్కులు కల్పించు ముస్లిం రాజ్య స్థాపనను ముహమ్మద్ (సల్లం) లక్ష్యముగా చేసుకొనిరని స్పష్టము చేశారు.

కనుక ఇటువంటి చర్యలు ఇస్లాం బోధనలకు పూర్తిగా విరుద్ధమని స్పష్టమైనది. ఆత్మ రక్షణ కొరకు, మీ పై బలవంతముగా యుద్ధము మోపబడినప్పుడు మాత్రమే ఇస్లాం యుద్ధమును అనుమతించెను. ఉదాహరణకి అధ్యాయము 22లోని 40వ సూక్తిలో వైభవోపేతుడైన అల్లాహ్ ఇట్లనెను. యుద్ధమునకు బలవంతముగా గురి చేయబడిన వారికి యుద్ధము అనుమతించబడెను.

ఇదే సూక్తిలో వైభవోపేతుడైన అల్లాహ్ ఇట్లనెను. మత యుద్ధము జరిగిన స్థితిలో అల్లాహ్




13వ వార్షిక శాంతి సమావేశములో శ్రోతలనుద్దేశించి ప్రసంగించుచున్న హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్

స్వయముగా పీడితులకు సహాయము చేసి తోడ్పడును. ఇస్లాం ప్రారంభ కాలములో జరిగిన యుద్ధములు వాస్తవానికి సార్వత్రిక మత స్వేచ్ఛ అను ప్రాథమిక సూత్రాన్ని సమర్థించుచు జరిగినవి. ఇటువంటి ఉద్దేశముతో చేసిన యుద్ధములలో ముస్లిములను విజయము వరించెనని చరిత్ర నిరూపించుచున్నది. యదార్థమేమనగా నిరాయుధులైన గుప్పెడు ముస్లిములు ఆయుధాలతో కూడిన భారీ సైన్యములకు విరుద్ధముగా పోరాడారు.

ఇంతేగాక నేడు ముస్లిములు జరుపుచున్న యుద్ధములను ఒక ముస్లింగా నేను పరిశీలించి నచో అవి మతపరమైన యుద్ధములు కావని ఖచ్చితముగా చెప్పగలను. ముస్లిం ప్రపంచములో జరుగుచున్న యుద్ధములకు చాలా వరకు రెండు కారణములు గలవు. ఒకటి అంతర్గత పౌర కలహాల వలన లేదా పొరుగున వున్న ముస్లిం దేశాలతో విభేదాల వలన. రెండవదేమనగా ముస్లిమేతర దేశములతో జరిగిన యెడల ఇవి మతపరమైన యుద్ధములని వారెప్పుడు ప్రకటించలేదు. ఇరు వైపుల ముస్లిములకు వారు సహకరించారు. కావున ప్రస్తుతం జరుగుచున్న యుద్ధములు ఇస్లాం పేరున గాని లేదా మతం పేరున గాని జరగడం లేదు. కాని ఆర్థిక, ప్రాంతీయ రాజకీయాల కోసం జరుగుచున్నవి. ఫలితముగా ఇస్లాం పేరు ప్రఖ్యాతలను రూపుమాపడానికి కారకులగుచున్నవి.

నేను ఇప్పటి వరకు చెప్పిన ఆధారముగా ఇస్లాంతో భయపడవలసిన అవసరం లేదని, ఇది ఉగ్రవాద మతం కాదని, ఆత్మాహుతి దాడులను,

ఈ విధముగా వైభవోపేతుడైన అల్లాహ్ సకల లోకాల సంరక్షకుడు, పోషకుడు, అపార దయామయుడు, పరమ కారుణ్య మూర్తి, అడగనిదే ఇచ్చువాడైనప్పుడు తనను నమ్మే వారు పరస్పరం అతి కిరాతకంగా చంపుకొనుట, దౌర్జన్యముతో నష్టము చేసుకొనుటను తన సృష్టి పట్ల అతడెలా కోరుకొనును.

విచక్షణారహిత హింసను ప్రోత్సహించు మతం కాదని స్పష్టమైనట్లు నేను ఆశించుచున్నాను. కనుక ఇస్లామోఫోబియ అనవసరం. ఎందుకనగా శాంతి, సహనం, పరస్పర గౌరవమే ఇస్లాం నిజమైన బోధనలు. మానవ విలువలను పెంచుట, కాపాడుట, ప్రజలందరికి ఉన్నత స్థాయి స్వాతంత్ర్యము అందించుటయే ఇస్లాం బోధనలు.

ఏది ఏమైనప్పటికి నిస్సందేహముగా కొందరు ఉగ్రవాదులు, నామ మాత్రపు సంస్థలు ఇస్లాం పేరున హేయమైన, విభిన్న రకాల హింస, దౌర్జన్యములకు పాల్పడుచున్న విషయము మనందరికి మంచిగా తెలిసినదే. వాస్తవానికి నేనిప్పుడే ప్రస్తావించిన పవిత్ర ఖుర్ఆన్‌లోని సూక్తి ప్రకారం ఈ రకమైన చర్యలను ఎటువంటి రూపములోను ఏ విధముగాను ఎన్నడు ఇస్లాం అనుమతించలేదు, సమర్థించనూ లేదు. మరో గుర్తించదగిన విషయమేమనగా ఒక ముస్లింగా ఇస్లాం నాకు యుద్ధము, హింస వైపు మార్గదర్శనం చేసే బదులు మానవులందరి పట్ల ప్రేమానురాగము పంచుటకు అది నాకు సూచించును.

నిజమైన విషయమేమనగా మొట్ట మొదటి అధ్యాయములోని రెండవ సూక్తిలోనే పవిత్ర ఖుర్ఆన్ ఇట్లు తెలిపెను. వైభవోపేతుడైన అల్లాహ్ *"సకల లోకాల సంరక్షకుడు, పోషకుడు"*. అతడే *"అపార దయామయుడు, పరమ కారుణ్య మూర్తి, అడగనిదే ఇచ్చువాడని"* మూడవ సూక్తిలో తెలుపబడెను.

ఈ విధముగా వైభవోపేతుడైన అల్లాహ్ సకల లోకాల సంరక్షకుడు, పోషకుడు, అపార దయామయుడు, పరమ కారుణ్య మూర్తి, అడగనిదే ఇచ్చువాడైనప్పుడు తనను నమ్మే వారు పరస్పరం అతి కిరాతకంగా చంపుకొనుట, దౌర్జన్యముతో నష్టము చేసుకొనుటను తన సృష్టి పట్ల అతడెలా కోరుకొనును. వాస్తవానికి క్రూరమైన అరాచకాలు, అన్యాయములను నిలువరించుటకు తగు చర్యలు తీసుకొనుటకే వైభవోపేతుడైన అల్లాహ్ అనుమితించెను.

ఒక ముస్లిం అన్ని రకాల అన్యాయములను హద్దు మీరే అతిక్రమణలను నివారించి, అణచివేయు వారి చేతిని ఆపుటకు ప్రయత్నించవలెనని ఇస్లాం సూచించును. దీనిని సాధించుటకు రెండే రెండు మార్గములు గలవు. మొదటిది పరస్పర సంభాషణములు, దౌత్యము, చర్చల ద్వారా శాంతిని సాధించగలిగితే ఇదెంతో ఉత్తమము. కాని ఇది సాధ్యము కాని యెడల అపరాధాలను నిలువరించుటకు, స్థిరమైన శాంతిని స్థాపించుటకు బలమునుపయోగించుట రెండవ మార్గము.




Guest speakers at the symposium included, from left to right: London mayoral candidate and Richmond Park MP Zac Goldsmith; Lord Tariq Ahmad of Wimbledon, Minister for Countering Extremism; Rafiq Hayat, National President of the Ahmadiyya Muslim Community UK; Siobhan McDonagh, MP for Mitcham and Morden, and Chair of the All Party Parliamentary Group for the Ahmadiyya Muslim Community; and the Rt. Hon. Justine Greening, MP for Putney and Secretary of State for International Development.

మతపరమైన వాతావరణమును అటుంచితే ప్రతి సమాజము, దేశములో కొన్ని నిబంధనలు, చట్టాలు వున్నాయి. వీటిని ఉల్లంఘించినచో సాధారణముగనే చర్యలు తీసుకోబడును. శిక్షించకుండానే తేలిక పాటి ఆంక్షలు లేదా తీవ్రంగా మందలించినచో సవరణ జరిగినట్లయితే ఇదెంతో మంచిది. ఇది సాధ్యము కానిచో సమాజ విస్తృత స్థాయి మేలు, ఇతర ప్రజల శ్రేయస్సు కొరకు తీవ్రమైన శిక్ష విధించవలసి వచ్చును.

మతపరమైన వాతావరణమునకు మనము వచ్చినచో ప్రతి చర్య లేదా ప్రతీకారము కొరకు ఇస్లాం శిక్షించుటను లేదా ఆంక్షలు విధించుటకు అనుమతించదు. కేవలం క్రూరత్వం, హింసలను నివారించుటకు అనుకూల సంస్కరణ తిరిగి ఏర్పడుటకు మాత్రమే పవిత్ర ఖుర్ఆన్ అనుమతించును.ఒక వ్యక్తి లేదా వర్గము క్షమాపణ, కరుణతో సంస్కరించుకొన్నచో ఈ పద్ధతినే ఉప యోగించవలెనని పవిత్ర ఖుర్ఆన్ బోధించెను.

ఒక వేళ క్షమాభిక్ష లేదా ఓర్పు, సహనం వలన ఎలాంటి ప్రయోజనము కనపడనప్పుడు సంస్కరణ, అభివృద్ధిని సాధించుటకు శిక్షించ వలెను.ఈ విధముగా శిక్షను సమ్మిళితము చేయు తత్వశాస్త్రము, వినూత్న దూరదృష్టి ఇస్లాంలో గలదు.దీని ఉద్దేశము సంస్కరణ, మేలు, అభివృద్ధి మాత్రమే. ఇది ఉన్నతమైన మానవ విలువలను మానవ జాతి మధ్య పెంపొందించి, అనంతరం వారి సృష్టికర్త గుణములను అవలంభించుచు ప్రజలందరు ఒకరినొకరు గౌరవించుకొంటూ పరస్పరం సహకరించుకొనుట దీని ఉద్దేశం.

అందువలన ఎక్కడైనా వ్యక్తిగత లేదా జాతుల హక్కులు అన్యాయంగా హరించబడి నప్పుడు దానికి సమానమైన, సమంజసమైన శిక్ష విధించడానికి ఇస్లాం అనుమతినిచ్చును. అయినను సంస్కరణ సాధ్యమైన సందర్భములో ఆంక్షలు విధించక పోవడమునే ప్రోత్సహించబడెను. అందుకే వైభవోపేతుడైన అల్లాహ్ పవిత్ర ఖుర్ఆన్‌లోని అధ్యాయము 24లోని 23వ సూక్తిలో క్షమించవలెను, చూచి చూడనట్లు వ్యవహరించవలెనని బోధించెను.

ఇదే విధముగా 3వ అధ్యాయము లోని 135వ సూక్తిలో వైభవోపేతుడైన అల్లాహ్ ఇట్లనెను. తమ కోపమును నిగ్రహించుకొనువారు,

ప్రజలందరు కలిసి మెలిసి శాంతియుతంగా జీవించాలని, అన్ని రకాల హింస, అన్యాయము నుండి విముక్తి పొందాలని ఆ సకల లోకాల సంరక్షకుడు, పోషకుడు, వైభవోపేతుడైన అల్లాహ్ కోరును. ఇదే విధముగా విశ్వాసపరంగా సార్వత్రిక మత స్వేచ్ఛ, అభిప్రాయ స్వతంత్రతను ఇస్లాం స్థాపించును.

ఇతరులను క్షమించువారిని అల్లాహ్ ప్రేమించును, ఇష్టపడును. ప్రతీకారము కాక నైతిక సంస్కరణే అసలు ఉద్ధేశమైనందున సాధ్యమైనంత వరకు వ్యక్తి క్షమించవలెనని పవిత్ర ఖుర్ఆన్‌లో అనేక చోట్ల బోధించబడెను. దేశములు లేదా జాతుల మధ్య సంఘర్షణ ఏర్పడినప్పుడు కలకాలం కొనసాగే శాంతిని ఏర్పాటు చేయుటకు వైభవోపేతుడైన అల్లాహ్ పవిత్ర ఖుర్ఆన్‌లోని 49వ అధ్యాయములోని 10వ సూక్తిలో ఒక అద్భుతమైన సూత్రమును అందించెను.

ఈ సూక్తిలో ఇట్లు తెలుపబడెను. దేశములు లేదా జాతుల మధ్య సంఘర్షణ ఏర్పడినప్పుడు మరొకరు మధ్యవర్తిగా వ్యవహరించుచు శాంతియుత పరిష్కారము కొరకు ప్రయత్నించవలెను. ఈ శాంతియుత ఒప్పందము కుదిరినచో అందరూ నిజాయితిగా వ్యవహరించవలెను. కాని ఏదేని ఒక పక్షం ఒప్పందాన్ని ఉల్లంఘించి యుద్ధమునకు పాల్పడినచో ఇతర దేశములు లేదా సమూహములు ఏకమై అవసరమైతే బలాన్ని ఉపయోగించి ఆక్రమదారున్ని నిలువరించవలెను. అనంతరం ఆక్రమణాదారుడు వెనక్కి జరిగి శాంతిని స్వీకరించినచో అనవసర ఆంక్షలు విధించకుండా స్వతంత్ర దేశము, స్వేచ్ఛాయుత సమాజముగా ముందుకు కొనసాగేందుకు అనుమతించాలి.

అందుకే ప్రజలందరు కలిసి మెలిసి శాంతియుతంగా జీవించాలని, అన్ని రకాల హింస, అన్యాయము నుండి విముక్తి పొందాలని ఆ సకల లోకాల సంరక్షకుడు, పోషకుడు, వైభవోపేతుడైన అల్లాహ్ కోరును. ఇదే విధముగా విశ్వాసపరంగా సార్వత్రిక మత స్వేచ్ఛ, అభిప్రాయ స్వతంత్రతను ఇస్లాం స్థాపించును. ఇస్లాం ప్రకారము ప్రతి వ్యక్తికి విశ్వాసపరంగా స్వతంత్ర హక్కు కలగడమే కాక తమ విశ్వాసాలను శాంతి యుతంగా ప్రచారము చేయు హక్కు కూడ గలదు.

మతం అనేది ఎల్లప్పుడు హృదయానికి సంబంధించిన విషయము. కనుక మతములో ఏ రకంగాను నిర్బంధము వుండకూడదు. వాస్తవానికి వైభవోపేతుడైన అల్లాహ్ ఇస్లాంను సంపూర్ణ శాసనముగా రూపొందించెను. అయినను మరొకరిని బలవంతముగా ఇస్లాంలో చేర్పించే హక్కు ఎవరికి లేదు. ధార్మికుడైనను కాకున్నను ప్రతి వ్యక్తికి ఇస్లాం స్వీకరించు స్వేచ్ఛ గలదు. కాని మరొకరి బలవంతము వలన కాక తన స్వంత కోరిక, ఇష్టముతో ఇది జరుగుట ఎంతో ముఖ్యమైన విషయము. ఇదే విధముగా ఎవరైనా ఇస్లాంను వీడదలచినచో ఇస్లాం బోధనల ప్రకారము ఒక పురుషునికి గాని స్త్రీకి గాని అలా చేయు హక్కు గలదు.



వాస్తవానికి ఇస్లాం ఒక సార్వజనిక ధర్మము, కాలానికతీతమైన శాసనమని మేము విశ్వ సించెదము. అయినను ఎవరైనా దీనిని వీడదలచినచో అతనికా స్వేచ్ఛ గలదు. 5వ అధ్యాయములోని 55వ సూక్తిలో వైభవోపే తుడైన అల్లాహ్ ఇట్లనెను. ఎవరైనా (ఇస్లాం) ను వీడదలచినచో అతన్ని విడిచి పెట్టగలరు. అతడు వారి బదులు మంచి, చిత్తశుద్ధి గల వారిని అందించును. వారిని శిక్షించే హక్కు ఏ ప్రభుత్వము,ఏ వర్గమునకు లేదా ఏ వ్యక్తికి గాని ఏ విధంగాను లేదు.

మతభ్రష్టతకు ఇస్లాం శిక్షించునను ఆరోపణ పూర్తిగా నిరాధారం, అన్యాయమైనది.

శాంతి సమావేశములో హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ గారి ప్రసం గమును వింటున్న శ్రోతలు.

అందుకే ఇస్లాం బోధన అల్లాహ్, అతని ఉనికి చుట్టు తిరుగును. వాస్తవానికి అతడే సకల లోకాల సంరక్షకుడు, పోషకుడు. ఫలితముగా ఒక ముస్లిం క్రూరత్వమునకు పాల్పడినచో, తీవ్రవాద చర్యలకు దిగినచో సకల లోకాల సంరక్షకుడైన అల్లాహ్ లక్షణ ములను అతడు తిరస్కరించవలసి వుండును.

వాస్తవానికి కొందరు ముస్లిములు అల్లాహ్‌ను సకల లోకాల సంరక్షకుడు, పోషకుడని విశ్వసిం చెదరు. కాని దీని నిజమైన భావము వారికి తెలియదు. అందుకే వారు ఇస్లాం స్వచ్ఛమైన

ఒక తల్లి తన బిడ్డను ప్రేమించిన విధముగా ఒక నిజమైన ముస్లిం ప్రపంచములోని ప్రతి ఒక్కరిని ప్రేమించవలెను. వారి పూర్వోపరాలు, వారి విశ్వాసాలు ఇందుకు అడ్డు రాకూడదు. నిస్సందేహంగా ఇది అతి గొప్ప నిజమైన ప్రేమ అనబడును.

బోధనల నుండి దూరమైనారు. కావున మానవజాతికి ఇస్లాం నిజమైన బోధనలు అందించుటకై వైభవోపేతుడైన అల్లాహ్ మా సంస్థ వ్యవస్థాపకులను మసీహ్ మౌవూద్‌గా, ఈ కాలపు సంస్కర్తగా పంపాడని అహ్మదియ్య ముస్లిములమైన మా విశ్వాసము.

వారు మాకిట్లు తెలిపిరి. ఇప్పుడు మత యుద్ధములకు కాలము చెల్లినది. మానవులు శాంతియుతంగా జీవించుచు అల్లాహ్ హక్కులు, ప్రజల హక్కులు చెల్లించాలని ఇప్పుడు వైభవోపేతుడైన అల్లాహ్ ఆశించుచున్నాడు. దీని గురించి హజ్రత్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియాని మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తమ అనుయాయులనుద్దేశించి ఇట్లనిరి.

*"ఇస్లాం నిజమైన బోధనల ప్రకారము మతము రెండు విషయాలలో విభజించబడెను. లేదా రెండు అంశములపై మతము ఆధారపడి యున్నదని అనవచ్చును. మొదటిది ఏమనగా మనము దేవున్ని ఏకేశ్వరునిగా గట్టిగా గుర్తించవలెను. అతన్ని హృదయపూర్వకముగా ప్రేమించవలెను. ప్రేమ, విధేయత ఆశించిన విధముగా అతని విధేయతలో లీనమైపోవలెను. రెండవ ఉద్దేశమేమనగా అతని సృష్టి (ప్రజా) సేవ చేయవలెను. తమ ప్రతిభ, దైవ ప్రసాదిత శక్తులను ప్రజా సేవలో వినియోగించవలెను. మీతో మంచిగా వ్యవహరించిన వ్యక్తితో మీరు సదా విశ్వసనీయత, కృతజ్ఞతాభావంతో వ్యవహరించడమే గాక అతనితో మరింత ఉన్నతముగా వ్యవహరించవలెను. అతడు చక్రవర్తి అయినను, అతడు అధికారి అయినను లేదా సామాన్యుడైనను అతనితో ఎల్లప్పుడు ప్రేమ పూర్వక బంధము కలిగియుండవలెను."*

అహ్మదియ్య ముస్లిం జమాఅత్ స్థాపకులు అధ్యాయము 16 లోని 91వ సూక్తిని విశ్లేషించుచు దాని నిజమైన అర్థమును తెలుపుచు ఇంకా ఇట్లనిరి. వైభవోపేతుడైన అల్లాహ్ ఇట్లనును. *"నిశ్చయముగా అల్లాహ్ న్యాయము, మేలు, బంధుమిత్రులకు చేయునట్టి సహాయము చేయవలెనని ఆదేశించును."*

అహ్మదియ్య ముస్లిం సంఘ స్థాపకులు తెలుపునదేమనగా ప్రతి ఒక్కరితో న్యాయబద్ధంగా మాత్రమే వ్యవహరించవలెనని అల్లాహ్

ముస్లిములను ఆదేశించెను. అందుకే ప్రతి ఒక్కరితో నిర్మలంగా ప్రవర్తించవలెను. సత్ప్రవర్తనతో మెలగవలెను. చెడుగా లేదా దుష్ప్రవర్తనతో వ్యవహరించే వారితో కూడ మంచిగా వ్యవహరించవలెను. ఇంకా వారిట్లనిరి. ఈ సూక్తి ప్రకారము రక్త సంబంధీకుల వలె ఒక ముస్లిం అల్లాహ్ సృష్టి (ప్రజలను) ప్రేమించవలెను.

ఒక తల్లి తన బిడ్డను ప్రేమించిన విధముగా ఒక నిజమైన ముస్లిం ప్రపంచములోని ప్రతి ఒక్కరిని ప్రేమించవలెను. వారి పూర్వోపరాలు, వారి విశ్వాసాలు ఇందుకు అడ్డు రాకూడదు. నిస్సందేహంగా ఇది అతి గొప్ప నిజమైన ప్రేమ అనబడును. ఎందుకనగా ద్వితీయ దశలోని ప్రేమలో సహాయము చేసినప్పుడు, ఉపకారము చేసినప్పుడు కొంత మంచి పని చేయుచున్నాననే భావన బాహ్యాంతరములో యుండవచ్చును. ఏదో ఒక సమయమున తను ఉపకారము చేసిన వ్యక్తిని ఎగతాళి చేయవచ్చును లేదా అందుకు బదులుగా కొంత ఆశించవచ్చును.

కాని ఒక తల్లి ప్రేమ నిస్వార్థమైనది, ప్రతిఫలము ఆశించనిది. ఆమె బంధము తన బిడ్డతో ఎట్లుండుననగా ఆమె అతని కొరకు సర్వమును త్యాగము చేయుటకు సిద్ధముగా వుండును. ఇందుకు ప్రతిఫలముగా ఆమె ఏమియును ఆశించదు. ఎలాంటి ప్రశంసను కూడ కోరదు. ఇస్లాం బోధించిన గొప్ప ప్రామాణికమిది. దీని ప్రకారము ముస్లిములు సకల జనులను తల్లి తన బిడ్డను ప్రేమించినట్లే ప్రేమించవలెనని



నిజమైన ముస్లిములు తమ పిల్లలను మాత్రమే కాక ప్రతి ఒక్కరిని తల్లి తన పిల్లలను ప్రేమించినట్లు ప్రేమించును.

Rafal Olechowski / Shutterstock.com

ఇస్లాం బోధించును. ఇస్లాం నిజమైన బోధనలు ఇవే.

వైభవోపేతుడైన అల్లాహ్ ఇట్లనెను. తనను విశ్వసించినవారు తన గుణములను అలవర్చు కోవలెను. కనుక ఒక నిజమైన ముస్లిం హింసాత్ముడు కావడం అసాధ్యము. ఇదే విధముగా ఇస్లాం అన్యాయము, అశాంతి, తీవ్రవాదాన్ని అనుమతించుట సాధ్యము కాదు. కొన్ని సంవత్సరాల నుండి నేనీ విషయములను పదే పదే తెలుపుచు, ఈ ఇస్లామీయ నిజమైన బోధనలను స్పష్టము చేసితిని.

నేను ప్రస్తావించుచున్న విషయములు ఇస్లాం నిజమైన బోధనలని నిరూపించుటకు నేను పదే పదే పవిత్ర ఖుర్ఆన్ సూచనలను తెలుపుచున్నాను. కాని వాస్తవమేమనగా మా ఈ శాంతియుత, సంపూర్ణ సందేశమునకు పత్రికా

వాస్తవానికి తీవ్రవాద, ఉగ్రవాద వర్గములు కొనసాగుటకు ప్రచారము శ్వాస వలె ఉపయోగ పడుచున్నది. ఒక వేల నేను చెప్పిన విషయం పట్ల మీడియా దృష్టి సారించినచో ప్రపంచములో నున్న ఉగ్రవాదము, తీవ్రవాదము క్రమేణ అంత మగుననుటలో నాకెలాంటి అనుమానం లేదు.

రంగములో ఎక్కువ ప్రాధాన్యత, స్థలము లభించలేదు. దీనికి విరుద్ధముగా క్రూరత్వము, రక్తపాతమునకు పాల్పడుచున్న వారి గురించి ప్రపంచవ్యాప్త మీడియా నిరంతరం ప్రచురించుచు ప్రత్యేక శ్రద్ధ చూపెను.

ప్రజల ఆలోచనలను ప్రభావితం చేయుటకు మీడియా ఒక గొప్ప పాత్ర పోషించు ననుటలో ఏమాత్రం సందేహం లేదు. కనుక మీడియా తన శక్తిని బాధ్యతాయుతంగా వినియోగించవలెను. మంచిని వ్యాపింపజేయు శక్తిగా, శాంతిని విస్తృతపరిచే సాధనముగా నిజమైన ఇస్లాం తెలుపునదేమిటో ప్రపంచానికి తెలియజేయవలెను తప్ప క్రూరులైన కొందరి చర్యలపై ఎక్కువ దృష్టి సారించకూడదు.

వాస్తవానికి తీవ్రవాద, ఉగ్రవాద వర్గములు కొనసాగుటకు ప్రచారము శ్వాస వలె ఉపయోగపడుచున్నది. ఒక వేల నేను చెప్పిన విషయం పట్ల మీడియా దృష్టి సారించినచో ప్రపంచములో నున్న ఉగ్రవాదము, తీవ్రవాదము క్రమేణ అంతమగుననుటలో నాకెలాంటి అనుమానం లేదు. ఇస్లాంలో చెదలు వలె నున్న తీవ్రవాద సంస్థలు తమ దుశ్చర్యలను ఇస్లాం బోధనలకు అనుగుణంగా ఎలా సమంజసమని భావించుకుంటున్నాయో వ్యక్తిగతంగా నేను భావించుకోలేక పోతున్నాను.

ఇస్లాం శాంతియుత బోధన అన్ని రకాల తీవ్రవాదాన్ని నివారించును. చట్టపరంగా ధర్మబద్ధమైన యుద్ధములలో కూడ వైభవోపేతుడైన అల్లాహ్ ఇట్లు ఆదేశించెను. నేరమును బట్టి శిక్ష లేదా చర్యలు యుండవలెను, కాని సహనము పాటించి క్షమించినచో ఉత్తమం. కావున ముస్లిములనబడు వారిలో ఎవరైతే హింస, అన్యాయం, క్రూరత్వములో నిమగ్నమైయున్నారో వారందరు వైభవోపేతుడైన అల్లాహ్ ప్రకోపమును, శిక్షను తమ గుమ్మానికి ఆహ్వానించుచున్నారు.

ఇస్లాం పట్ల భయము పెరుగుచున్న ఈ సమయములో పవిత్ర ఖుర్ఆన్ ప్రేమ, కరుణ, దయను బోధించెనని నేను మరొక్కసారి గట్టిగా చెప్పదలచితిని. తప్పనిసరి పరిస్థితులలో ఆత్మ రక్షణ యుద్ధమును శాంతి స్థాపన కొరకు మాత్రమే ఖుర్ఆన్ అనుమతించెను. నేడు యుద్ధములో పాల్గొంటున్న ముస్లిం లేదా ముస్లిమేతర ప్రభుత్వములు, వర్గములు తాము అదృశ్యమైన శాంతి స్థాపన కొరకు యుద్ధము చేయుచున్నామని ప్రకటించుకుంటున్నాయి.

ఈ పరిస్థితులను బట్టి ప్రపంచ శక్తులచే చేయబడుచున్న యుద్ధములను అనేకులు చూచిచూడనట్లు వదిలిపెట్టుచున్నారు లేదా కనీసం వాటి చర్యలను ఏదో ఒక మతము లేదా

విశ్వాసాలతో ముడిపెట్టడం లేదనితెలుస్తున్నది. కాని ఇస్లాం బోధనలు నిందారోపణలకు గురగుచున్న సమాజములో మనము జీవించు చున్నాము. ముస్లిములచే సంభవించుచున్న హింస లేదా యుద్ధములను తక్షణమే ఇస్లాం బోధనలతో జోడించబడుచున్నట్లు మనము చూడవచ్చును. దీనికి భిన్నంగా ఇస్లాం నిజమైన శాంతియుత బోధనలను వ్యాపింపజేయడానికి ఉత్సాహముతో కృషి చేయుచున్న వ్యక్తుల పిలుపును పట్టించుకోరు, విస్తృత స్థాయిలో ప్రచురించరు కూడ.

నా దృష్టిలో ఇలా వ్యవహరించుట అన్యాయమే గాక ప్రతికూల ఫలితములు కూడ వెలువడును. ఈ ప్రపంచవ్యాప్త సంక్షోభ తరుణం లో అన్ని రకాల దుష్టత్వము, క్రూరత్వమును అణచి వేయాలనే ప్రాథమిక సూత్రమును గుర్తుంచు కోవలెను. అన్ని రకాల మంచి, మానవత్వమును బలపరచవలసిన అవసరమున్నది. ఇలా చేసిన యెడల చెడు విస్తృతంగా వ్యాపించక మన సమాజములో మంచితనము, శాంతి వ్యాపించును.

ప్రపంచములో జరుగుచున్న మంచి విషయములను మనము ప్రచారము చేసినచో దయ, మానవత్వమును నాశనం చేయుటకు ప్రయత్నించు వారిని మనము అధిగమించ వచ్చును. కాని ఈ సూత్రమును ప్రపంచము అర్థం చేసుకున్నట్లు లేదా అంగీకరించినట్లు అనిపించడం లేదు. అందుకే మీడియా దీని ప్రచురణకు ప్రాధాన్యతనివ్వక ప్రపంచ శాంతికి నష్టము వాటిల్లే విధముగా ప్రచురణ



ఒక వేల మీడియా శాంతికి ప్రాధాన్యతనిచ్చినచో దాయిష్‌తో పాటు ఇతర ఉగ్రవాద సంస్థలు తక్షణమే అంతమగునట్లు మనము ఎంతో తొందరగా చూడగలము.

Brian A . Jackson / Shutterstock.com

చేయుచున్నది. హింస, క్రూరత్వమునకు పాల్పడుచున్న అతి చిన్న స్థాయి గల వర్గములపై మీడియా సంతోషంగా దృష్టి సారించి ప్రచారము చేయుచున్నది. దీని వలన దుష్ట అనగా దాయిష్ వంటి వర్గముల ఉనికి కొనసాగడానికి ఇది ఆసరా అగుచున్నది. ప్రపంచములో మంచితనమును ప్రచారము చేయు తమ కర్తవ్యములో అవి విఫలమగుచున్నవి.

విభేదము, సంఘర్షణ బీజములను నాటుచున్న ఒక అన్యాయ పర్వమిది. ప్రపంచ రాజకీయ, తీవ్రవాదాన్ని ఓడించుటకు శాంతి స్థాపన మనకు అన్నిటి కంటే పెద్ద లక్ష్యమై యుండవలెను. ఇందుకు అన్ని రకాలుగా రాజీ పడవలసిన అవసరమున్నది. ఒక ముస్లిం వ్యక్తి మాటలను మీరు నమ్మలేక పోయినచో ప్రపంచ శాంతి స్థాపన కోరుచున్న ముస్లిమేతర రాజకీయ

హింస, క్రూరత్వమునకు పాల్పడుచున్న అతి చిన్న స్థాయి గల వర్గములపై మీడియా సంతోషంగా దృష్టి సారించి ప్రచారము చేయుచున్నది. దీని వలన దుష్ట అనగా దాయిష్ వంటి వర్గముల ఉనికి కొనసాగడానికి ఇది ఆసరా అగుచున్నది. ప్రపంచములో మంచితనమును ప్రచారము చేయు తమ కర్తవ్యములో అవి విఫలమగుచున్నవి.

ప్రముఖుల అభిప్రాయములను ప్రవేశపెట్టు చున్నాను. ఉదాహరణకు తీవ్రవాదాన్ని ముఖ్యంగా ఉగ్రవాద వర్గమైన దాయిష్ ఓటమి గురించి ఆస్ట్రియా విదేశాంగ మంత్రి ఇటీవలె ఇట్లు వ్యాఖ్యానించారు.

*"ఇస్లామిక్ రాష్ట్ర తీవ్రవాదమునకు వ్యతిరేకంగా పోరాడుటకు అధ్యక్షులైన అల్ అసద్ ను కలుపుకొని ఆచరణాత్మక చర్యల అవసరము మనకు గలదు. నా దృష్టిలో ఉగ్రవాదమునకు వ్యతిరేకంగా పోరాడుటకు మనము ప్రాధాన్యత నివ్వవలెను. కాని రష్యా, ఈరాన్ వంటి శక్తుల సహకారము లేనిదే ఇది సాధ్యము కాదు."*

ఇదే విధముగా లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్‌లో చాలా సంవత్సరములు బోధించిన విశ్రాంత రాజకీయ విశ్లేషకులు ప్రొఫెసర్ జాన్ గ్రే ఇటీవలె ప్రస్తుత రాజకీయ వ్యవస్థపై శాంతికి ప్రాధాన్యతనిచ్చుట గురించి ఇట్లు వ్రాశారు.

*"ప్రభుత్వ రకములు.......ప్రజాస్వామ్యం, రాచరిక, నిరంకుశపాలన, గణతంత్రములన్నియు శాంతి స్థాపన కంటే తక్కువ ప్రాధాన్యత గలవి."*

నా దృష్టిలో ఇదెంతో జ్ఞానోదయం కలిగించే వ్యాఖ్య. కాని ప్రపంచ ప్రధాన శక్తులు గతములో సుస్థిర ప్రభుత్వములు వున్న ప్రాంతములలో కూడ పాలన మార్పునకు మాత్రమే ప్రాధాన్యతనిచ్చెను.

ఉదాహరణకు ఇరాక్ నుండి సద్దామ్ హుసేన్‌ను తొలగించుటకే పశ్చిమ దేశాలు మొగ్గుచూపెను. 13 వందల సంII ల క్రితం జరిగిన ఆ యుద్ధపు బాధాకరమైన పరిస్థితులు నేటికి కనిపించుచున్నవి. మరొక ముఖ్యమైన ఉదాహరణగా లీబియా కూడ గలదు. అక్కడి అధ్యక్షులైన గడాఫీ 2011 సంIIలో బలవంతము గా తొలగించబడిరి. అప్పటి నుండి లీబియా మొత్తం చట్టరహిత, అనిశ్చితితో అస్థవ్యస్థమైన దేశముగా మారి పోయినది.

లీబియాలో ప్రత్యక్ష పర్యవసాన ఫలితముగా రాజకీయ శూన్యత ఏర్పడినది. దీని వలన ఆ దేశములో దాయిష్ తన కేంద్రము, ఉగ్రవాద కార్యకలాపాలను ఏర్పాటు చేసుకొని బలపడుటకు వరుసగా ప్రయత్నించుచున్నది. ఇప్పుడక్కడి పరిస్థితి అక్కడి ప్రాంతమునకు మాత్రమే కాక పశ్చిమ దేశాల కొరకు కూడ చాలా ప్రమాదకరంగా మారెను. దీని గురించి నేను కొన్ని సంవత్సరముల క్రితం హెచ్చరించి యుంటిని. కనుక ఇటువంటి దేశములలో ఏదో ఒకటి చేయాలని ప్రభుత్వమును మార్చుటకు మాత్రమే ప్రాధాన్యతనివ్వకూడదు.

దీనికి బదులు ప్రతి పౌరునికి తగిన హక్కులు లభించుటకు దూరదృష్టితో కూడిన

శాంతి ఏర్పాటగుటకు ప్రాధాన్యతనివ్వవలెను. సీరియా విషయములో శాంతి స్థాపనే అన్నిటికంటే ముఖ్యమైన లక్ష్యము కావలెననుటలో నేను ఆస్ట్రియా విదేశాంగ మంత్రితో ఏకీభవించు చున్నాను. అందుకే సీరియా ప్రభుత్వముతో చర్చలు జరుపుటకు ప్రధాన శక్తులు చర్యలు చేపట్టును. ఇందుకు ఆ ప్రాంతములో ప్రభావితం చూపగల పొరుగు దేశముల సహకారం కూడ తీసుకోవలెను.

తమ వ్యక్తిగత ఆసక్తులను ప్రక్కన బెట్టినప్పుడు, సదా న్యాయముతో వ్యవహరించినప్పుడు మాత్రమే అందరి మేలు కొరకు సానుకూల మార్పు ఏర్పడవచ్చునని గుర్తుంచు కోగలరు. శాంతి స్థాపనకు న్యాయము గీటురాయి అని ఇస్లాం బోధించినట్లు నేనింతకు ముందే చెప్పియుంటిని. కావున మనము మన కాలపు సత్వర సమస్యల గురించి ఆలోచించవలెను. ఈ లోకము మరో ప్రపంచ యుద్ధము వైపు పయనించుచున్నదని నేను గత కొన్ని సంవత్సరాలుగా హెచ్చరించు చున్నాను. ఇప్పుడు ఇతరులు కూడ ఇదే విషయాన్ని వ్యక్తపరచు చున్నారు.

వాస్తవానికి ప్రపంచ యుద్ధము మొదలైనదని తాము నమ్ముచున్నట్లు కొందరు ప్రముఖ వ్యక్తులు అభిప్రాయ పడుచున్నారు. ఏది ఏమైనప్పటికి ఇటువంటి యుద్ధమును నివారించుటకు మనకింకా అవకాశమున్నదని నేను నమ్ముచున్నాను. ఇందుకు మనము న్యాయ బద్ధంగా వ్యవహరించవలెను. తమ స్వార్థ



ఫలానా విధమైన ప్రభుత్వమే ఏర్పాడాలని కృషి చేసే బదులు శాంతియుత, సుస్థిర సమాజము ఏర్పడుటకు ప్రభుత్వము కృషి చేయుట ఎంతో ముఖ్యము.

Anurak Pongpatimet / Shutterstock.com

ప్రయోజనాలను వీడవలెను. తీవ్రవాద సంస్థలకు అందుచున్న కీలక ఆర్థిక, ఆయుధ సామాగ్రి అందజేతను నిలువరించవలెనని నేనింతకు ముందు చాలా సార్లు చెప్పియుంటిని.

కాని ఇప్పటి వరకు ఇటువైపు పూర్తిగా ప్రయత్నించినట్లు చెప్పలేము. ఉదాహరణకు వాల్ స్ట్రీట్ జనరల్ ప్రచురించిన ఒక ప్రత్యేక దర్యాప్తు నివేదికలో ఇట్లు వ్రాయబడెను. ఇరాక్ సెంట్రల్ బ్యాంక్ నుండి భారీ మొత్తములో దాయిష్ యు.ఎస్.డాలర్లు పొందుచున్నది.

ఆ డాలర్లు వాస్తవానికి అమెరికా ఫెడరల్ రిజర్వ్ నుండి నేరుగా ఇరాక్‌కు చేరుచున్నవి. ఈ విషయం అమెరికాకు జూన్ 2015 నండే తెలుసునని ఆ వ్యాసములో పేర్కొనబడెను. కాని అగ్ర రాజ్యాలకు అంత కంటే ముందే తెలుసునని నా వ్యక్తిగత నమ్మకము.

ఇదే విధముగా చమురు విక్రయ విషయమును చూచినచో వివిధ వర్గములు, ప్రభుత్వములు చమురు దాయిష్ నుండి కొంటున్నాయను విషయము అందరికి తెలిసినదే. ఈ వ్యాపారమును ఎందుకు నిలువరించలేక పోయిరి. ఇటు వంటి ఒప్పందాలను నివారించుటకు సమగ్ర ఆంక్షలు ఎందుకు విధించలేదు. చమురు విక్రయ విషయము వచ్చినప్పుడు నైతికతను విస్మరించుచున్నారని తెలుస్తున్నది. కింగ్స్ కాలెజ్ లండన్ ప్రొఫెసర్ అయిన లీఫ్ వెనార్ ఇటీవలె ఒక వ్యాసములో ఈ విషయమునే సూచించుచు ఇట్లు వ్రాసిరి.

“ప్రపంచము చమురు పొందుటకు అన్ని రకాల దురాగతాలను భరించుచున్నది. మానవ హక్కుల ఉల్లంఘనలకు పాల్పడిన దాయిష్, సూడాన్ నుండి అనేక దేశములు చమురు కొనుగోలు చేసినవి. వ్యాపార ప్రాథమిక ఆర్థిక వ్యవస్థ సూత్రములను ఉల్లంఘించడం జరుగుతుంది.”

ఇంతే కాక దాయిష్ తన చమురును ఎలా విక్రయించుచున్నదో ఇటీవలె ఒక వ్యాసము లో ఇరాక్ ఎనర్జీ ఇన్స్టిట్యూట్ డైరెక్టర్ విశదీకరించిరి. రచయిత ఇట్లు వ్రాసిరి.

*“ముడి చమురు ట్యాంకర్లచే జార్డన్‌కు అంబర్ ప్రావిన్స్ ద్వారా రవాణా చేయబడు చున్నది. కుర్దిస్తాన్ ద్వారా ఈరాన్‌కు, మౌసుల్ ద్వారా తుర్కిస్తాన్‌కు, సీరియా ప్రాంతీయ మార్కెట్‌కు, ఇరాక్‌లోని కుర్దిస్తాన్ ప్రాంతానికి తరలించబడుచున్నది. చాలా వరకు అక్కడే స్థానికంగా శుద్ధి చేయబడుతుంది. ప్రభుత్వ*

ఇదే విధముగా చమురు విక్రయ విషయమును చూచినచో వివిధ వర్గములు, ప్రభుత్వములు చమురు దాయిష్ నుండి కొంటున్నాయను విషయము అందరికి తెలిసినదే. ఈ వ్యాపారమును ఎందుకు నిలువరించలేక పోయిరి. ఇటువంటి ఒప్పందాలను నివారించుటకు సమగ్ర ఆంక్షలు ఎందుకు విధించలేదు.చమురు విక్రయ విషయము వచ్చినప్పుడు నైతికతను విస్మరించుచున్నారని తెలుస్తున్నది.



ఇరాక్ సెంట్రల్ బ్యాంక్ ద్వారా ఫెడరల్ రిజర్వ్ బ్యాంక్ నుండి దాయిష్ డాలర్లు పొందు చున్నది. పెట్టుబడిగా పొందుచున్న ఈ నగదును మనము నిలిపి వేయగలిగినచో ఎంతో త్వరగా ఈ ఉగ్రవాద సంస్థలను మనము

Tetra Images / Shutterstock.com

*అధికారులు ఈ క్రయ విక్రయాలలో పాల్గొనడం లేదని నేనన్నచో ఇది వాస్తవ విరుద్ధమగును."*

వాస్తవానికి తీవ్రవాదము, ఉగ్రవాదము ను రూపుమాపడానికి సాధ్యమైనంత వరకు అన్ని విధాలా ప్రయత్నించుచున్నారనే ప్రకటన నిరాధారమైనదని రూఢి అగుచున్నది. ఈ విషయములన్నిటిని గమనించినచో ప్రపంచము లో నిజమైన న్యాయమున్నదని ఎలా ప్రకటించ వచ్చును? సత్యము, సమగ్రత అన్నిటి కంటే ముఖ్యమని ఎలా చెప్పవచ్చును? ఇదే విధముగా ప్రపంచ ఆయుధ వ్యాపారము గురించి ఇటీవలె మీడియాలో భారీగా చర్చ జరిగెను.

గత అధికార నివేదికల ప్రకరాము 46.6 బిలియన్ డాలర్ల ఆయుధాలను అమెరికా ఎగుమతి చేసినది. ఇది గత సంవత్సరం కంటే 12 బిలియన్ డాలర్లు అధికం. ఈ ఆయుధములు మిడిల్ ఈస్ట్ దేశములలో విక్రయించబడెనని కూడ ఆ నివేదికలో తెలుపబడెను. తద్వారా అవి సీరియా, ఇరాక్, యెమెన్ యుద్ధములకు ఆజ్యం పోస్తున్నవి. ఇటువంటి క్రయ విక్రయాలు జరుగుచున్నచో న్యాయము, శాంతి ఎలా ఏర్పడునని నేను పునరుద్ఘాటించుచున్నాను.

నేను తెలిపిన ఈ కొన్ని ఉదాహరణలు ప్రజలకు తెలిసిన విషయములే. ఇవి ప్రముఖ విశ్లేషకులు, వ్యాఖ్యాతల అభిప్రాయములు. సమాజములోని అన్ని దశలలో న్యాయమైన సూత్రములను పాటించనంత వరకు మనము ప్రపంచములో నిజమైన శాంతిని పొందలేము. న్యాయము లేకుండా దాయిష్, ఇతర తీవ్రవాద సంస్థలను ఓడించుటకు దశాబ్దాలు పట్టవచ్చును. కాని ఈ సందేశమును ప్రపంచము ప్రోత్సహించిన చో, ఆచరణాత్మక న్యాయమును వ్యక్తపరచినచో నగదు, సామాగ్రి అందజేతను నిలిపి వేసేందుకు చిత్తశుద్ధితో ప్రయత్నము చేసినచో ప్రపంచము ను పీడించుచున్న ఈ ఉగ్రవాద సంస్థలు వెంటనే ధ్వంసమైపోవునని నేను నమ్ముచున్నాను. ఒక అమెరికా విశ్రాంత మిలటరీ జనరల్ ఇటీవలె దాయిష్‌కు వ్యతిరేకంగా జరుగుచున్న యుద్ధము ముగియడానికి 10 నుండి 20 సంవత్సరములు పట్టవచ్చునని వ్యాఖ్యానించిరి.

ప్రపంచము తన సృష్టికర్తను గుర్తించనిదే, అతన్ని సర్వలోకాల సంరక్షకునిగా అంగీకరించనిదే నిజమైన న్యాయము ఏర్పడదని చివరగా నేను విశ్వసించుచున్నాను. నిజమైన న్యాయము ఏర్పడక పోవడమే కాక మనము ప్రాణాంతకమైన అణు యుద్ధమును ఎదుర్కోవలసి వచ్చును. ఆ విపత్తు పరిణామాలను మన భావి తరాలు కూడ అనుభ వించును. ప్రపంచము ఈ వాస్తవికతను అర్థము చేసుకోవాలని నేను ప్రార్థించుచున్నాను. మన మందరము మానవ మనుగడ కొరకు తమ తమ పాత్ర పోషించవలెనని నా ప్రార్థన. న్యాయముతో కూడిన శాంతి ప్రపంచములోని ప్రతి ప్రాంతము లో ఏర్పడాలని నేను ప్రార్థించు చున్నాను. ఈ సాయంత్రం మాతో పాల్గొన్న అథితులైన మీరందరికి ఈ విన్నపములతో ఈ సందర్భమున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుచున్నాను.

అల్లాహ్ తామందరిని కరుణించుగాక! మరో సారి అందరికి చాలా చాలా కృతజ్ఞతలు.




ముగింపు సందర్భముగా ప్రార్థన చేయించుచున్న హుజూర్ గారు

**ఏకేశ్వరుడైన దేవున్ని ఆరాధించాలని మక్కా నగరము నుండి దైవా దేశానుసారము ఒక పిలుపు వెలువడెను. ఈ పిలుపును స్వీకరించి నచో నిజమైన మానవ విలువలు, గౌరవము, అభివృద్ధి, సంతోష ము ఇహపరలోకములో లభించునని సూచించబడెను.**


సందేశహరులందరిని ధృవపరచునట్టి పవిత్ర ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇచ్చిన పిలుపు అది. హజ్రత్ మిర్జా మషీరుద్దీన్ మహ్మూద్ అహ్మద్ ఎంతో సరళమైన భాషలో రచించిన ప్రఖ్యాత జీవిత చరిత్ర ఇది.




*నజారత్ నష్రో ఇషాఅత్ ఖాదియాన్ కార్యాలయము, జిల్లా గుర్దాస్ పూర్, పంజాబ్, పిన్ కోడ్ నం. 143516 నుండి ఔత్సాహికులు ఈ పుస్తకమును పొందవచ్చును.*

*లేదా ఈ క్రింది ఇ-మెయిల్‌లో సంప్రదించగలరు.*

Qadian21@yahoo.com nashroishaatqdn@gmail.com




**నేడు ప్రపంచము హింసాత్మక పరిస్థితిని ఎదుర్కొంటున్నది. ప్రపంచ ఆర్థిక సంక్షోభము ప్రతి చోట గంభీరమైన, ఆందోళనకర పరిస్థితులకు కారణమగుచున్నది. ప్రస్థుత పరిస్థితులు రెండవ ప్రపంచ యుద్ధమునకు కారణమైన స్థితిగతులను పోల్చి యున్నవి. ఈ సంఘటనలు అతి వేగంగా మూడవ ప్రపంచ యుద్ధము వైపు వెళ్ళు చున్నవి. మనము ఊహించని మరో అణుయుద్ధ పరిస్థితులు ఏర్పడుచున్నవి.**

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఐదవ ఖలీఫా (ఉత్తరాధికారి), అహ్మదియ్య జమాఅత్ అంతర్జాతీయ అధినేత అయిన హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ గారు అత్యంత ప్రముఖులనుద్దేశించి క్యాపిటల్ హిల్, ది హౌజ్ ఆఫ్ కామన్స్, యూరోపియన్ పార్లమెంట్ మరియు ప్రపంచములోని వివిధ గొప్ప వేదికలలో ప్రసంగించిన చరిత్రాత్మక ఉపన్యాసములు ఈ పుస్తకములో పొందుపరచబడినవి. ప్రపంచ నాయకులకు వ్రాయబడిన ముఖ్యమైన లేఖలను కూడ ఇందులో చేర్చబడెను. ప్రపంచము ఎదుర్కొంటున్న క్లిష్టమైన పరిస్థితులను అధిగమించుటకు దేశములు పరస్పర విషయములలో న్యాయబద్ధంగా వ్యవహరించవలెనని వారందులో పదే పదే సూచించారు. పరస్పరము కొంత మేరకు వైరము యున్నను మనము సదా నిస్పక్షపాతముగానే వ్యవహరించవలెను. అన్ని రకాల రాగద్వేషాలను పారదోలుటకు, శాశ్వత శాంతి స్థాపనకు ఇదొక్కటే మార్గమని చరిత్ర మనకు బోధించెను.

*దీని ప్రతులకు ఈ క్రింది ఇ-మెయిల్‌లో సంప్రదించగలరు.*

Qadian21@yahoo.com nashroishaatqdn@gmail.com

# అహ్మదియ్య ముస్లిం జమాఅత్ సంక్షిప్త పరిచయం

ఇస్లాంలో ఏర్పడిన విశ్వవ్యాప్త అహ్మదియ్య ముస్లిం జమాఅత్ శత వేగంగా ప్రగతి పథంలో కొనసాగుచున్నది. ఇది 1889 సం॥లో స్థాపించబడెను. సుమారు పది మిలియన్ల సభ్యులతో ప్రస్తుతం 210 దేశములలో వ్యాపించినది. దీని ప్రస్తుత కేంద్రము ఇంగ్లాండ్‌లో గలదు.

సుదీర్ఘ కాలము నుండి ప్రజలు నిరీక్షించుచున్న ఈసా రూపంలో ఖాదియాన్ వాస్తవ్యులైన హజ్రత్ మిర్జా గులాం అహ్మద్ అలైహిస్సలాం (1835–1908) అవత రించారని విశ్వసించే ఏకైక సంస్థ అహ్మదియ్య ముస్లిం జమాఅత్. ఇస్లాం ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం అందించిన భవిష్యవాణి ప్రకారము హజ్రత్ ఈసా అలైహిస్సలాం ద్వితీయ అవతరణ రూపంలో తాను అవతరించానని అహ్మద్ (అ) ప్రకటించుకొనిరి. మత యుద్ధములను అంతమొందించుటకు, రక్తపాతమును రూపుమాపుటకు, నీతి నిజాయితి, న్యాయము, శాంతిని మరల స్థాపించుటకు ఈసా (అ) రూపంలో అహ్మద్ (అ) ను అల్లాహ్ తఆలా పంపెనని అహ్మదియ్య ముస్లిం సంస్థ విశ్వసించుచున్నది. అహ్మద్ (అ) అవతరించినందున ఇస్లాంనకు గత పూర్వ వైభవ గొప్ప కాలము వచ్చెను. ఇస్లాం నిజమైన, స్వచ్ఛమైన బోధనలను తెలుపుచు ఇస్లాం సత్యమును,అనివార్య బోధనలను,సత్కర్మలను ఎంతో గట్టిగా స్పష్టపరచిరి. జోరాస్టర్ (అ), ఇబ్రాహీమ్ (అ), మూసా (అ), ఈసా (అ), శ్రీ కృష్ణ (అ), గౌతమ బుద్ధ (అ),కన్ఫూషియస్ (అ), లావు జూ (అ), గురు నానక్ (అ) తో సహా ధర్మ స్థాపకులైన గొప్ప ప్రవక్తలు, ఋషుల గొప్ప బోధనలను వారు ధృవీకరించడమే కాక ఆయా బోధనలు నిజమైన ఇస్లాంలో ఎలా ఇమిడిపోయాయో కూడ వివరించిరి.

సుప్రసిద్ధ అహ్మదియ్య ముస్లిం సంస్థ తీవ్రవాదమును అన్ని రకాలుగా ఖండించెను. ప్రతి చోట వ్యక్తిగతంగా, సామాజికంగా, ఆర్థికంగా జాతీయ అంతర్జాతీయ స్థాయి లో అన్ని విధాలా శాంతి, సామరస్యమును స్థాపించుటకు ఈ సంస్థ శత విధాలా నిర్విరామంగా ప్రయత్నించుచున్నది.

ప్రపంచమంతటా పర మత సహనమును ప్రోత్సహించుటకు కూడ అహ్మదియ్య ముస్లిం జమాఅత్ గట్టిగా కృషి చేయుచున్నది.

ప్రస్తుతం జరుగుచున్న యుద్ధములు ఇస్లాం పేరున గాని లేదా మతం పేరున గాని జరగడం లేదు. కాని ఆర్థిక, ప్రాంతీయ రాజకీయాల కోసం జరుగుచున్నవి. ఫలితముగా ఇస్లాం పేరు ప్రఖ్యాతలను రూపుమాపడానికి కారకులగుచున్నవి.

© Islam International Publications Ltd.

**Published in India 2018 By Nazarat Nashr-o-Isha'at,**
Sadr Anjuman Ahmadiyya Qadian. 143516-Punjab, India
Printed in India @ Fazl-e-Umar Printing Press Qadian.
**Copies: 1000**

**For further information Please Visit:**
www.alislam.org | www.ahmadiyyamuslimjamaat.in | www.mta.tv
Feedback : www.ahmadiyyamuslimjamaat.in/feedback

**Noor-ul-Islam Toll Free Number 1800-3010-2131** (9:30am to 10:30pm)
Islam in India (Official Social Media Accounts of Ahmadiyya Muslim Jama'at India)
twitter.com/IslaminIND facebook.com/AMJIndia/ plus.google.com/+IslaminIndia

**Muslim Television Ahmadiyya International**
**(www.mta.tv)**
Satellite: Asia sat 7s, Degree:105.5 East, Frequency 3760H Symbol Rate: 26000 EFC:7/8
C.Band 4 feet Dish Antenna+Receiver-DVB-S,
EutelsatE70B, Degree:70°East, Frequency:11211, Symbol Rate:5111,
Polarization-HorizontalQPSK-1/2, Data Rate; 4.71mb KU Band 2 feet Dish
Antenna+Receiver-DVB-S2